# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం 27 నవంబర్ 2023 పేజీలు : 6








- ఏ డివిజన్ కెళ్లినా.గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్న ప్రజలు
- మన నెల్లూరు - మన నారాయణ.
- నెల్లూరు అభివృద్ధి ప్రధాత -నారాయణ అంటూ నినాదాలు
- చిన్నారుల్ని ఆప్యాయంగా పలకరించిన నారాయణ
- 50వ డివిజన్‌ల బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ
- చేరిన 35 వైసీపీ కుటుంబాలు



## నారాయణకి అడుగడునా...
# పూల వర్షం, హారతులు

### పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం





**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :**

నెల్లూరు సిటీ నియోజకవర్గం 50వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు. నారాయణకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ.హారతులు పట్టి.గ్రాండ్ వెల్ కమ్ పలికారు. మన నెల్లూరు - మన నారాయణ, నెల్లూరు అంటే నారాయణ.నారాయణ అంటే నెల్లూరు.నెల్లూరు అభివృద్ధి ప్రధాత నారాయణ అంటూ నినాదాలు హెూరెత్తించారు. ఈ సందర్భంగా నారాయణ.చిన్నారుల్ని.పెద్దల్ని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ.ముందుకు సాగారు. ముందుగా డివిజన్‌లోని టీడీపీ

...మిగతా 2 లో

**మన నారాయణ, నెల్లూరు అంటూ నినాదాలు**







## భారత ప్రధాన మోదీకి..
# ఘన స్వాగతం

గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలకడానికి ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న .ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , .రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి ఘన స్వాగతం లభించింది.

6

## గున్నం చారిటబుల్...
# ట్రస్ట్ భరోసా!

- 25 మందికి ఫల సరుకులు పంపిణీ
- భవిష్యత్తులో గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలి
- గున్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

3



ప్రజాప్రశ్న సోమవారం 27 నవంబర్ 2023



### వధూవరులను ఆశీర్వదించిన సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం లోని రాచపాళెం పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ళ శారద కుమారుడు ముప్పాళ్ళ అఖిల్ మౌనిక ల వధూవరులను ఆదివారం వారి స్వగృహంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో అన్యోన్యంగా ఉండాలని దీవించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు దేశిరెడ్డి మధుసూధన్ రెడ్డి , కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, కనుమూరు గోపాల్ రెడ్డి , సర్పంచ్ ప్రభాకర్ రాజు, జానీ బాషా ,దేవరాజ్, తదితరులు ఉన్నారు

### భారత రాజ్యాంగ నిర్మాతకు నేదురమల్లి ఘన నివాళులు



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఆదివారం వాకాడు లో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నే దురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహనీయుడు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ వాకాటి నాగభూషణమ్మ, జడ్పీటిసి రౌతు రామకృష్ణ, వాకాడు గ్రామపంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు,వైకాపా నాయకులు దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, వాకాటి రవి, కుంభాల మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నాయుడుపేటలో పలువురు నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద గల రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బామ్ సెఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ మందిరం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ,రాజ్యాంగ స్ఫూర్తితో జీవించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు బామ్ సెఫ్ నాయకులు,ఏడిపిఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## నారాయణకి అడుగడునా... పూల వర్షం, హారతులు



**మొదటిపేజీ తరువాయి :** కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. సహజంగా.ఏ రాజకీయ నాయకుడైనా ప్రజల్లోకి వెళ్లి.మీకు అది చేస్తాం.ఇది చేస్తాం.అని గొప్పలు చెప్పుతూ మాకు ఓట్లు వేయాలని అడుగుతారు.కానీ.నేను చెప్పక ముందే.అడగక ముందే.నారాయణ ఈ సారి మీకే ఓటేసి గెలిపించుకొని తీరుతామని చెప్పడం వింటుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. నేను చేసిన ప్రతీ అభివృద్ధిని నాకే గుర్తు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ రోజు చేపల, మటన్ మార్కెట్లో పర్యటిస్తే.వారి దగ్గర నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే.ఆ మార్కెట్లను అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2024లో అధికారంలోకి వస్తామని.ప్రజలకి ఏ సౌకర్యాలు కావాలో.అవన్నీ ఏర్పాటు చేస్తామని నారాయణ హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు మాట్లాడుతూ.ఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ఈ సారి నెల్లూరులో నారాయణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని.నగరాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం తథ్యమన్నారు. చివరగా.వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలు.అరాచకాలు నచ్చక.డివిజన్లోని సుమారు 35 కుటుంబాలు మాజీ మంత్రి నారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారందరికి నారాయణ పార్టీ కండువాలు కప్పి.టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరే ప్రతీ ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని నారాయణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,50వ డివిజన్ అధ్యక్షుడు కపిర శ్రీనివాసులు,నగర మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి,లాజర్, రంగనాథం, ముజీబ్, హఫీజ్, అనిల్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ ఆలయంలో హుండీ చోరీ..




**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండల కేంద్రంలోని పోలేరమ్మ ఆలయంలో హుండీ చోరీ.. గ్రామస్థులు కథనం మేరకు శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ చోరీ కి గురిచేసినట్లు తెలియజేశారు. ఉదయం భక్తులు వెళ్లిన సమయంలో గేట్లు తెరిచి ఉంచడంతో చోరికి గురైనట్లు నిర్ధారించారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇటీవలే నూతనంగా ఈ పోలేరమ్మ ఆలయాన్ని నిర్మించడం జరిగింది. చోరీ కాబడిన అమ్మవారి హుండీలో ఎంత మొత్తం చోరికి గురైందో తెలియాల్సి ఉంది. చోరి కాబడిన హుండీని షాదీమంజిల్ వద్ద కనుగొన్నట్లు సమాచారం. గత వారం క్రితం ఈ ఆలయ ఉత్సవం, గ్రామ పొంగళ్ళు నిర్వహించారు. హుండీలో పెద్ద మొత్తంలో నగదు ఉండొచ్చని గ్రామస్తులు చెబుతున్నారు.

## సమిష్టి పోరాటాలతోనే హక్కుల సాధన..

- ఏఐటీయూసీని బలోపేతం చేద్దాం..
- ఏఐటీయూసీ నిర్మాణ బాధ్యులు శివ కుమార్ పిలుపు




**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సమిష్టి పోరాటాలతోనే హక్కులను సాధించుకోగలమని తిరుపతి జిల్లా ఏఐటీయూసీ నిర్మాణ బాధ్యులు శివ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని లయోలా కళాశాలలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రథమ మహాసభను కే. నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో చేరిన తర్వాత ఈ ప్రాంతంలో ఏఐటీయూసీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసంఘటిత రంగ సంఘాలన్నింటినీ సంఘటితమై సమస్యలపై సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. డిసెంబర్ 17, 18, 19 తేదీలలో నిర్వహించనున్న ఏఐటీయూసీ ప్రథమ జిల్లా మహాసభలను వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ముఠా వర్కర్స్ యూనియన్ 1987లో ఏర్పాటు చేశామన్నారు. అప్పటినుండి ముఠా కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే చట్టాలు రూపొందించి అమలు చేస్తోందన్నారు. దీనిని సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశంలో తొలి కార్మిక యూనియన్ అన్నారు. 103 ఏళ్లు పూర్తి చేసుకున్న సంస్థ అన్నారు. 1996లో భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత ఏఐటీయూసీదేనన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమావతి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని మన తరపున పోరాడుతున్న ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. ఆశ వర్కర్ల హక్కుల కోసం ఏఐటీయూసీతో కలిసి పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 27 మందితో ఏఐటీయూసీ నియోజకవర్గ సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, ఏఐటీయూసీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చాముండేశ్వరి, ధనమ్మ, ఆటో యూనియన్, ముఠా వర్కర్స్, నాన్ టీచింగ్ యూనియన్, ఆశ వర్కర్లు, ఆర్టీసీ యూనియన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 27 నవంబర్ 2023

# గున్నం చారిటబుల్ ట్రస్ట్ భరోసా..!






**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం ఓజిలి మండలం భట్ల కనుపూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి వారి దాతృత్వంతో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో"""గున్నం చారిటబుల్ ట్రస్ట్ భరోసా"""కార్యక్రమంలో భాగంగా వివిధ మండల శాఖలకు సంబంధించి రెడ్ల బంధువులకు 25 మందికి ఫల సరుకులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘ అధ్యక్షులు శ్రీకిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి దాతృత్వం గల గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలని అందులకు సంబంధించి భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పేట వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సేవ చేయడానికి సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని లబ్ధిదారులు ఎవరు కూడా అధైర్య పడవద్దని కోరారు. వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బుస్సా రెడ్డి దశరధరామి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషదాయకమని కార్యవర్గ సభ్యులు కూడా ఎక్కువ మంది హాజరై ఇటువంటి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, ప్రజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జైపాల్ రెడ్డి, శివరామి రెడ్డి, హరినాధ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఫలించబోతున్న ఎంపీ గురుమూర్తి కృషి



## మత్స్యకారులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్.

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** పులికాట్ పూర్వవైభవం సంతరించుకోనుంది. సరస్సు ముఖద్వారం పూడికతీతకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మరో హామీ నెరవే రనుంది. ఎంపీ గురుమూర్తి కృషి సత్ఫలితా లను అందిస్తోంది. మత్స్యకారుల దశాబ్దాల స్వప్నం సాకారం కానుంది. పులికాట్ ముఖ ద్వారంలో 2,800 మీటర్ల మేర పేరుకుపో యిన ఇసుక మేటలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు రంగం సిద్ధమైంది. సాగర మాల ప్రాజెక్టు కింద రూ.94.75 కోట్ల అంచ నాలతో పనులు ప్రారంభించేందుకు సర్కాకు సన్నద్ధమైంది. అలాగే రూ.23.93 కోట్లతో ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో మత్స్యకా రుల జీవనాధారమైన పులికాట్ సరస్సుపై ప్రత్యేక కథనం.దశాబ్దాల కల నెరవేరుస్తున్న ప్రభుత్వం ఆ సరస్సులో పూడికతీతకు రంగం సిద్ధం 92,800 మీటర్ల డ్రెడ్జింగ్ పనులకు కోట్ల ౖ రూ.23.93 కోట్లతో.పాదయాత్రలో భాగంగా 2018 జనవరి 23వతేదీన వైఎస్ జగన్మోహ న్రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గం మత్స్యకార సదస్సులో వైఎస్ జగన్ హామీ.పెళ్లకూరులో నిర్వహించిన మత్స్యకార సదస్సులో.. పులి కాట్ ముఖద్వారం పూడిక తీత పనులు చేపడతామని మాట ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. సరస్సు పూడికతీత పనులపై అధికారులతో పలు మార్లు చర్చించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తెచ్చారు. ఈ బాధ్యతను ఎంపీ గురుమూర్తికి అప్పగించారు. సీఎం ఆదేశాలతో పులికాట్ పూడికతీత పనులపై ఎంపీ పలుమార్లు కేంద్ర మంత్రిని కలిశారు.పార్లమెంట్లో కూడా ప్రస్తా వించారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పులికాట్ మాస్టర్ ప్లాన్, లేక్ డెవలప్మెంట్ ఆధా రిటీ ఏర్పాటు చేయించింది. హైసెన్సిటివ్ జోన్, బర్డ్ శానిటరీ జోన్ కావడంతో ఈ గ్రామాలకు రోడ్లు, శాశ్వత నిర్మాణాలు ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి సమ స్యను తీసుకెళ్లింది. మరోవైపు ముఖ్యమంత్రి సైతం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పులికాట్ పై నిర్మా ణాలు చేపట్టకూడదని జారీ చేసిన జీఓను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో వెంటనే కేం ద్ర ప్రిన్సిపల్ సెక్రటరీని కూడా కలిసి పరిస్థితిని వివరించారు. సీఎం ఆదేశాలతో పులికాట్ పరి సర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా చేపట్టారు. ప్రభుత్వ సూచనల మేరకు పులికాట్ వన్యప్రాణి సంరక్షణ విభాగం వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పనులు పూర్తయితే సుమారు 50 వేల మంది మత్స్యకారు లకు జీవనోపాధి కల్పించడమే కాకుండా విదేశీ పక్షులకు పులికాట్ ఆహారాన్ని అందిస్తుంది. ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటుతో 500 బోట్లు నిలుపుకునేందుకు అవకాశముంటుంది. ఈ క్రమంలో పులికాట్ పూడిక తీత పనులకు ముఖ్య మంత్రి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు.దేశంలో చిల్కా సరస్సు తర్వాత పులికాట్ సరస్సు రెండో అతిపెద్ద ఉప్పు నీటి సరస్సు. ఇది తూర్పు తీరంలో 461 చదరపు కిలోమీటర్ల మేర విస్త రించి ఉంది. ఇందులో 400 చదరపు కిలోమీ టర్ల వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుం ది. రాష్ట్ర పరిధిలోని సరస్సుని ఆధారంగా చేసుకుని సూళ్లూరుపేట నియోజకవర్గంలో 34 మత్స్యకార గ్రామాలు (కుప్పాలు) జీవనం సాగిస్తున్నాయి. వీరి తోపాటు గిరిజన జాలర్లకు కూడా ఈ సరస్సే జీవ నాధారం. అలాగే తమిళనాడు పరిధిలో మరో 24 కుప్పాలు ఆధారపడి ఉన్నాయి. పులికాట్ సరస్సు మంచినీరు, ఉప్పునీరు కలగలసి 45 శాతం సెలైనిటీ ఉండడంతో ఇక్కడ మత్స్యసంపద అధికంగా అభివృద్ధి చెందేది. సముద్రంలో నుంచి ఉప్పునీరు రావడం తగ్గిపోవడంతో సెలైనిటీ తగ్గిపోయి మత్స్య సంపద క్రమేణా తగ్గుతూ వచ్చింది. గత పదేళ్లతో పోలిస్తే సరస్సులో మత్స్యసంపద బాగా తగ్గిపోయింది.గతంలో సంవత్సరానికి సుమారు 7 నుంచి 8 టన్నులు మత్స్య సంపద లభించేది.ఇప్పుడు సంవత్సరానికి ఒక్క టన్ను కూడా లభిం చని దుస్థితి దాపురించింది. నాటి టీడీపీ పాలనలో.టీడీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులు పులి కాట్ సమస్యను పలుమార్లు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసు కెళ్లారు. సరస్సు ఉత్తర భాగంలో రొయ్యలు, చేపలలభ్యత లేకపోవడంతో జీవనోపాధిని కోల్పోతు న్నామని వాపోయారు. అయినా ఫలితం శూన్యం.పులికాట్ దక్షిణ భాగం (తమిళనాడు) చాలా లోతుగా ఉండడంతో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేది. ఉత్తర భాగం (ఏపీ) 0.5 మీటర్ల కంటే తక్కువలోతు ఉంటుంది. సరస్సులోకి సముద్రం నుంచి నీరు వచ్చే భాగంలో ఇసుక మేట వేయడం వల్ల ఎక్కువ కాలం ఎండిపోయేది. మార్చి నుంచి జూన్ వరకు ఉత్తర భాగం (ఏపీ) నీరు తగ్గి, దక్షిణ భాగంలో (తమిళనాడు) చేపల వేటకి వెళ్లినప్పుడు చేసేవారు. ఫలితంగా వేలాది అభ్యంతరం వ్యక్తం మందికి జీవనం కష్టమైంది. మత్స్యకారుల మధ్య తరచూ ఘర్షణలు జరిగేవి.



# మాచవరం పేదలుకు అండగా ఉంటాం

**- సీపీఎం**

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం లోని మాచవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆదివారం సాయంత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు ,శివకవి ముకుంద , వడ్డిపల్లి చెంగయ్యలు మాట్లాడుతూ 1980లో 60 మందికి మాచావరం గ్రామంలో పేదలకు భూమి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని నాటినుండి సాగు చేసుకుంటున్న తరుణంలో అధికారి పార్టీ పోలీసు యంత్రాంగం రెవెన్యూ అధికారుల తో దళితులుసాగు చేసుకుంటున్న పంటలపై జెసిబి లతో ధ్వంసం చేయడం దారుణమనితెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి 98 శాతం హామీలను అమలు చేశామని సమస్యలన్నీ పరిష్కారం చేశామని గొప్పగా చెప్పుకోవడం విడ్డూరం ఉందని అన్నారు జగనన్నకి చెబుదాం అనే కార్యక్రమం ద్వార పేదలు సాగు భూములు కు శాశ్వతహక్కు కావాలి అని పోరాడుతుంటే జగనన్న చెవికి వినపడలేదా అని వారు ఎద్దేవా చేశారు . ఓజిలి మండలంలో భూస్వాములు చేతిలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగు చేసుకుంటున్న రెవెన్యూ అధికారులకి కనబడటం లేదా ? భూస్వాములకి రెవిన్యూ అధికారులు ఊడిగం చేస్తున్నారా? అని దుయ్యబట్టారు అని ఇకనైనా పాలకపక్షం పేదలు సాగు చేసుకుంటున్న భూములకు శాశ్వత భూహక్కు కల్పించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అది జరగని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటం చేస్తామని పేదలకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పుట్టయ్య గురువయ్య కిష్టయ్య ఏడుకొండలు మునిరాజా,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణ సమీపంలోని కెఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎంపీనెలవల సుబ్రహ్మణ్యం నూతన వధూవరులను ఆశీర్వదించారు. పూనాటి తిరుమల నాయుడు, శాంతి ల కుమారుడు పూనాటి ప్రదీప్,తాళ్లూరు కృష్ణమ నాయుడు అంజనాదేవి లేఖన ల వివాహం ఈనెల 24వ తేదీన నెల్లూరు నగరంలోని పివిఆర్ కన్వెన్షన్ సెంటర్లో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆదివారం నాయుడుపేట పట్టణంలోని కేఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో రిసెప్షన్ జరిగింది.ఈ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎంపీ ఎలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు,వ్యాపారవేత్తలు, ఉద్యోగులు మరియు బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



ప్రజాప్రశ్న సోమవారం 27 నవంబర్ 2023




## జనసేన పార్టీలో చేరిన సూళ్లూరుపేట టౌన్ నాయకుడు ఆవల సతీష్

**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట పట్టణానికి చెందిన ఆవల సతీష్ జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు.జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆవల సతీష్ కు కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.ఆవల సతీష్ తన అనుచరులతో కలసి సూళ్లూరుపేట మండలాధ్యక్షుడు ఆవల రమణ,జనసేన నాయకులు పొన్న కాటయ్య ఆద్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ లో చేరారు.కష్టం వచ్చిన వారిని తన సొంత డబ్బుతో ఆదుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, ఆయన కష్టాల్లో ఉన్న ఎంతో మంది ప్రజలకు సహాయపడ్డారు. ఆయన విశాఖ ఫిషింగ్ హార్బర్ లో నష్ట పోయిన మత్స్యకార కుటుంబాలకి కూడా ఒక్కొక్కరికి యాబై వేల రూపాయల చొప్పున సహాయం చేసి సామాన్య ప్రజల మనసు గెల్చుకున్నారని,పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తి నచ్చి తాము జనసేన పార్టీలో చేరడం జరిగిందని ఆవల సతీష్(దాస్) తెలియజేశారు. పవన్ కళ్యాణ్ కు సూళ్లూరుపేట నియోజకవర్గం లో ఎంతో ప్రజాదరణ ఉందని, ఆయన సిద్ధాంతాలు మెచ్చి యువకులే కాకుండా రాజకీయ అనుభవజ్ఞులు కూడా పార్టీ చేరుతున్నారని ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలో జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోని జనసేన టీడీపీ ప్రభుత్వం స్థాపించుకుంటామని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.ఆవల సతీష్ వెంట కృష్ణ మూర్తి, ఆవల రాజ్ కుమార్ , ముప్పవరపు ప్రభుకుమార్ ( జాయ్) పార్టీ లో చేరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విలువలను కాపాడాలి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో కలిసి తూర్పు రాయాల్సిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రూపకల్పనకు అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా నేడు బడుగు,బలహీన వర్గ ప్రజలకు అన్ని హక్కులు లభిస్తున్నాయని అయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విశాల భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని అందించి భారతదేశాన్ని లౌకికవాద దేశంగా మార్చారని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ద్వారా అట్టడుగునున్న ప్రజలు రిజర్వేషన్లు పొందుతూ..నేడు వారు అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలో కల్పించబడిన హక్కుల ద్వారా పేదవాడికి కూడు,గూడు, గుడ్డ,దొరుకుతున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సూచించారు.

# కమీషన్ కోసం ఆశపడి... టెలిగ్రామ్ చాటింగ్ తో చీటింగ్



- అన్లైన్లో మోసపోయిన సాఫ్ట్వేర్
- 4 లక్షల రూపాయలకు టోకరా
- ఆన్లైన్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలి

**మనుబోలు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కమీషన్ కోసం ఆశ పడితే ఉన్నది మొత్తం ఊడ్చేశాడో కేటుగాడు.టెలిగ్రామ్ చాటింగ్ చేస్తూ కమిషన్ ఎక్కువ ఇస్తామని నమ్మ పలకడంతో అన్ లైన్ లో 4లక్షలు నగదు కాజేసారు.ఈ సంఘటన మనుబోలు లో అలస్యంగా వెలుగు లోనికి వచ్చింది. శనివారం శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మనుబోలుకు చెందిన అమీనా ఓ కంపెనీలో సాఫ్ట్వేర్ గా పని చేస్తుంది. ఆన్లైన్లో స్వాతి అనే మహిళ ద్వారా పరిచయమై ఓ లింకు ద్వారా వాళ్ళ లింకు ద్వారా టెలిగ్రామ్ యాప్ లో జాయిన్ అయింది. అక్కడ ఎల్ అండ్ టి పీ మీ ప్రీమియర్ ఎర్నింగ్ గ్రూపులో చాటింగ్ చేస్తూ ఉండగా పదివేల కి ఓ టాస్క్ ఇచ్చారు. అది పూర్తి చేస్తే కొంత కమిషన్ తో కలిపి వేశారు. ఇలా మూడు దపాలుగా చేయగా అసలు ను కలిపి కమిషన్ తో నగదు జమ చేయడంతో నమ్మకం కలిగింది. దీనితో విడతలు విడుదలగా నాలుగు లక్షల వరకు జమ చేసింది. టాస్క్ పూర్తయిన నగదు జమ కాలేదు. అనుమానం వచ్చి అడగగా మరో లక్ష 50 వేలు వేస్తేనే టాస్క్ పూర్తి అవుతుందని రెట్టింపు నగదు వస్తుందని చెప్పారు. దీనితో అనుమానం వచ్చి తన మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### -ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి ఎస్సై అజయ్ కుమార్

ఆన్లైన్ మోసాలపై అంత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్ కుమార్ కోరారు. గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయడం తెలియని యాప్లో చాటింగ్ చేయడం వలన నష్టపోతారన్నారు. ఇటీవల టెలిగ్రామ్ లో వచ్చే గ్రూపుల్లో కూడా మోసాలు జరుగుతున్నాయని గుర్తించాలన్నారు. అలాగే అలాగే బ్యాంకు మేనేజర్ లంటూ ఓటిపి లు చెప్పమని అడిగితే చెప్పరాదన్నారు.మనుబోలు చెందిన యువతి మోసపోగా కొంత నగదును రికవరీ చేశామన్నారు. మిగతా నగదు కూడా త్వరలోనే రికవరీ చేస్తామని ఆయన తెలిపారు.

# గంజాయి స్మగ్లర్ల అరెస్టు

- గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా
- బూధనం టోల్ గేట్ వద్ద 10 కేజీల గంజాయి స్వాధీనం







**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం టోల్గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10 కేజీల గంజాయి ను సబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం జాతీయ రహదారిపై ఉన్న బూధనం టోల్ ప్లాజా వద్ద గూడూరు సెబ్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఇరువురు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో రాజమండ్రి నుండి తిరుపతి వైపు వెళుతున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సులో జరిపిన తనిఖీలలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన నాబా సూర్య, స్నేహలత సాహును అదుపులోకి తీసుకొని 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు. ఈ దాడుల్లో సెబ్ సీఐ విజయకుమార్, యస్సై శేషమ్మ సింబ్బంది పాల్గొన్నారు.

# గుంతలను వెంటనే మూసివేయాలి





- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి
- అనుమతులు లేకుండా గుంతలు తవ్వడం దారుణం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అనుమతులు లేకుండా పట్టణంలో ఎక్కడపడితే అక్కడ గుంతల తవ్వడం గూడూరు పట్టణ విధులు రహదారులు దారుణమయ్యాయని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసరెడ్డి అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పురపాలక అధికారులు అనుమతులులేకుండా పట్టణంలో అడ్డగోలుగా గ్యాస్పైపులైన్ పేరుతో గుంతలు ఇష్టాను సారంగా తవ్వేస్తున్న అధికరారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. పలు ప్రాంతాలల్లో ఉన్న గుంతల వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతు పురపాలకలోని ప్రధాన వీధుల్లో గుంతలు తవ్వేస్తున్నారని, అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు తవ్వేస్తుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



ప్రజాప్రశ్న సోమవారం 27 నవంబర్ 2023

# రాష్ట్ర సీఎం, గవర్నర్‌లకు...ఘనస్వాగతం

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) : గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి స్వాగతం పలకడానికి ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న .ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , .రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి ఘన స్వాగతం లభించింది. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డా గురుమూర్తి, రెడ్డెప్ప , ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి , నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డా. శిరీష, శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్ రావు, ఆదిమూలం, వెంకటే గౌడ, జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, జెసి డి



కె బాలాజీ, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, తిరుపతి ఎస్పి పరమేశ్వర రెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బు రాజన్, నగరపాలక కమిషనర్ హరిత, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, చంద్రముని, రవి శంకర్ రెడ్డి, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి వెంట విమానాశ్రయం చేరుకున్న వారిలో ఉన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ,భారత ప్రధాని నరేంద్ర మోడీ వారికి స్వాగతం పలికిన అనంతరం తిరుగు ప్రయాణం కానున్నారు. .రాష్ట్ర గవర్నర్ తిరుమలలో బస చేయనున్నారు
















